క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



నరసాపురంలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకర్‌నారాయణ, కేతిరెడ్డి పెద్దారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నరసాపురంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని గ్రామస్తులను కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు రామాంజుల రెడ్డి, కాశీ, ఎంపీపీ వెంకటరామి రెడ్డిరెడ్డి,జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామూర్తి రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, చీమలవాగుపల్లి శామసుందర్ రెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ అనిల్ కుమార్ రెడ్డి, యర్రగుడి రవికుమార్ రెడ్డి, నాగలింగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సయ్యద్ హాజీవలి ఉరుసు



ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: మండలంలోని తలారి చెరువు సమీపంలో సయ్యద్ హాజీవలి దర్గా ఉరుసు మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరై దర్గాకు పూలచాందర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా మత పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జిలాన్‌బాషా, జబ్బార్, అలి, యాసిన్, పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా తదితరులు పాల్గొన్నారు.

వేంకటరమణుడికి పూజలు



అలంకరణలో వెంకన్న, శ్రీదేవి, భూదేవి

యల్లనూరు: మండల కేంద్రంలో లక్ష్మీ వేంకటేశ్వరస్వామికి శుక్రవారం భక్తులు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాత్రికి శేష వాహనంపై స్వామి ఊరేగింపు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకుకూ ప్రధాన అర్చకులు విజయరాఘవన్, శ్రీనివాసాచార్యులు, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు.

యాడికిలో పోలీసుల కవాతు



వెంగన్నపల్లెలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

యాడికి: ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు గురువారం బీఎస్ఎఫ్ డీఎస్పీ సంతోష్ భట్, యాడికి యూపీఎస్ సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వెంగన్నపల్లె, పుప్పాల, పుప్పాల తండా గ్రామాల్లోని పోలీసులతో కలిసి కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించేందుకు అన్ని పార్టీల ప్రతినిధులు, ప్రజలు సహకరించాలన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, సీఐ రోషన్, ఎస్ఐ శరత్ చంద్ర

పెద్దపప్పూరు: మండలంలోని ముచ్చుకోట, వరదాయపల్లి, చిక్కేపల్లి, నామనాంకపల్లి, అమ్మలదిన్నె, సోమనపల్లి, ధర్మాపురం, షేక్‌పల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పెద్దవడుగూరు ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ రోషన్, ఎస్ఐ శరత్ చంద్ర పరిశీలించారు.అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎటువంటి సమస్య ఉన్నా పోలీసులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసు శిలువలో ఉన్నప్పుడు పలికిన ఏడు మాటల గురించి , గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరించారు. చర్చిలన్నీ క్రైస్తవులతో కిటకిటలాడాయి.

- చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు
- ఏసు సందేశం వినిపించిన పాస్టర్లు



తాడిపత్రిలో క్రీస్తు శిలువ వేషధారణ ఘట్టంతో పాస్టర్ల ర్యాలీ

గుంతకల్లుటౌన్: పట్టణంలోని క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. కరుణామయుడైన ఏసుక్రీస్తు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించే గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్‌సీఎం, సీఎస్ఐ, ఎస్‌పీజీ, బెయేర్షబా తదితర చర్చిల్లో పాస్టర్లు ఏసు బోధనలు వివరించారు. స్థానిక ఆర్‌సీఎం చర్చి ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పాస్టర్ ప్రతాప్‌రెడ్డి, సహాయ పాస్టర్ రవి శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 38 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌డ్రాప్ అధ్యక్షుడు రహిమాన్, కారుణ్య హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు బాలయ్య, సభ్యుడు పాస్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విచారణ గురువు ఫాదర్ డేవిడ్ అర్లప్ప, సెల్వరాజు, మనోహర్ల ఆధ్వర్యంలో చర్చి స్కూల్ నుంచి క్రైస్తవులు పరిశుద్ధ శిలువ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తి గీతాలను ఆలపిస్తూ ముందుకు సాగారు. అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిర్మల సిస్టర్స్, జీవనాలయం సిస్టర్స్, క్రైస్తవులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తిలోని సీఎస్ఐ టౌన్ చర్చి, ఆర్ఎస్‌లోని సీఎస్ఐ చర్చి, హోరబ్ చర్చి తదితర సుమారు 15 చర్చీల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. గుత్తిలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలకు చెన్నైకు చెందిన ప్రముఖ పాస్టర్ రెవరెండ్ జోసఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యతను వివరించారు. క్రైస్తవులతో చర్చిలు కిక్కిరిసిపోయాయి.

పామిడి: మండలంలోని అన్ని చర్చీల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడేను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ బీ విశ్వమోహన్ ప్రసంగించారు. అనంతరం చర్చి మాజీ సెక్రటరీ దివంగత పరదేశి జయరాజు, ఆయన కోడలు కవిత జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో 300 మందికి అన్నదాన చేశారు. పీటర్ విజయ్, జీవరత్నమ్మ, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా శుక్రవారం సీఎస్ఐ చర్చీల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్లూరు, గూడూరు, కడవకల్లు గ్రామాల్లోని చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా శుక్రవారం చర్చీల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చీల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఏసు గీతాలు ఆలపించారు.

పెద్దవడుగూరు: పెద్దవడుగూరు, చిన్నవడుగూరు, దిమ్మగుడి, రావులుడికి, క్రిష్టిపాడు, గుత్తిఅనంతపురం తదితర గ్రామాల్లోని చర్చీల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. పెద్దవడుగూరు చర్చిలో ఫాస్టర్ జాన్‌డేవిడ్ ప్రార్థనలుచేశారు. అనంతరం క్రీస్తు జనన మరణాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఇమ్మానుయేల్, క్రైస్తవులు పాల్గొన్నారు.



గుంతకల్లులోని ఆర్‌సీఎం చర్చి ఆవరణలో రక్తదానం చేస్తున్న దృశ్యం



గుత్తిలోని సీఎస్ఐ టౌన్ చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్ రెవరెండ్ జోసఫ్



పెద్దవడుగూరు ఐఎన్ఈసీ చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్

ప్రచారంలో దూసుకుపోతున్న వీరా



పార్టీ శ్రేణులతో కలసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- ఎమ్మెల్యే అభ్యర్థికి గ్రామాల్లో అడుగడుగునా అపూర్వ స్వాగతం

బుక్కరాయసముద్రం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం, సిద్దరాంపురం, పి.కొత్తపల్లి, పసులూరు గ్రామంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కొండాపురంలో ఉదయం 7.30 గంటలకు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గ్రామంలోకి ఆయన రాగానే గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ నాయకులను కలుపుకుని ఆయన ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు.

మహిళల నీరాజనం

దళిత వాడ, బీసీ కాలనీల్లో ఆయనకు మహిళలు నీరాజనాలు పట్టారు. పేదోడు అయిన వీరాంజనేయులు తనను గెలిపించాలని అభ్యర్థిస్తుంటే ప్రజలు కూడా 'జగనన్న చేపట్టిన పథకాలు లబ్ధి పొందాం. ఫ్యాన్ గుర్తుకు తప్పక ఓటు వేస్తాం' అని ఆనందంగా చెప్పారు. అలాగే గ్రామాల్లో వృద్ధులకు కాళ్లు మొక్కుతూ ఆశీర్వదించాలని కోరడంతో వీరాంజినేయులను అక్కున చేర్చుకుని 'బిడ్డా మా ఓటు మీకే వేస్తాం' అని ఆప్యాయంగా చెబుతున్నారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. శింగనమల నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, కొర్రపాడు రాధా మనోహర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, పూల నారాయణస్వామి, సాకే నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, కొండారెడ్డి, శివ, జగదీశ్వరరెడ్డి, సూర్య నారాయణరెడ్డి, కాటమయ్య, సాకే లక్ష్మీనారాయణ, పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎర్రినాగప్ప, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పసులూరులో పల్లెనిద్ర

ప్రచారం అనంతరం పసులూరు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలతో సమావేశమయ్యారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్సార్ ఆసరా కిందద మహిళా సంఘాలకు తీసుకున్న అప్పును నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారంటూ మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. అక్కడే నిద్రించారు.

నేడు బీకేఎస్‌లో వీరాంజనేయులు పర్యటన

మండల కేంద్రంలోని అనంత సాగర్ కాలనీ, విజయ నగర్ కాలనీలో శనివారం ఉదయం 7.30 గంటలకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



పల్లెనిద్ర కార్యాక్రమంలో వీరాంజనేయులు

వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయండి



పులిప్రొద్దుటూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్తా పని చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, పులిప్రొద్దుటూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు వైఎస్సార్‌సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేసి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్ల జరిగిన మేలు, చంద్రబాబు వల్ల జరిగిన అన్యాయాన్ని వివరించాలన్నారు. చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో గెలవాలని బూటకపు హామీలతో వస్తున్నాడని, టీడీపీ మోసాలను ప్రజల ముందు ఎండగట్టాలన్నారు. చంద్రబాబు హయాంలో 600 హామీలిచ్చి, ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలు, రైతులు, యువత, అక్కచెల్లెమ్మలను ఎలా మోసం చేసాడో ప్రజలకు వివరించాలన్నారు. జగనన్న వల్ల గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, నాడు నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలు మారాయన్నారు. ప్రతి ఒక్క నాయకుడూ ప్రజలతో మమేకమై వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, నాయకులు ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, ఆకుల నాగిరెడ్డి, వెంకటరంగారెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సత్యారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రకాశం, హైపిరెడ్డి, మోహన్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, పాపిరెడ్డి, మోహన్‌రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి

తాడిపత్రిరూరల్/యాడికి: వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఆ పార్టీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. తాడిపత్రి పట్టణంలోని గాజుల కిష్టప్ప వీధిలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. టీడీపీ నాయకుల మాటలకు మోసపోవద్దన్నారు. అలాగే ఆయన యాడికి మండలంలోని వేములపాడులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకర్ నారాయణ, కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు ఓంకారమ్మ, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శివ, నాయకులు ప్రసాద్ రెడ్డి, అమర్‌నాథరెడ్డి, రమానందరెడ్డి, రసూల్, కల్యాణ్, సాంబశివుడు, ఉమ్మడి రామాంజులరెడ్డి, రామేశ్వరరెడ్డి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



యాడికి మండలం వేములపాడులో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

స్వయం ఉపాధితో మహిళా సాధికారత

తాడిపత్రి అర్బన్: స్వయం ఉపాధితోనే మహిళా సాధికారత సాధ్యమని బైరెడ్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సి.రామారావు అన్నారు. పట్టణంలోని శ్రీసత్య సాయి లక్ష్మీనారాయణ స్వామి ఉచిత శిక్షణ కేంద్రంలో హైదరాబాద్‌కు చెందిన బైరెడ్ సంస్థ ఆర్థిక సాయంతో మహిళలకు మగ్గం, జర్దోసిలో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చారు. శుక్రవారం శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యతిథిగా హాజరైన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ మహిళలు చేతి వృత్తుల ద్వారా ఉపాధి పొంది ఇతరులకు సాయపడాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ఎస్ఓ ఏపీ డాక్టర్ రామచంద్రమూర్తి, బ్యాంకు మేనేజర్లు వసంత్‌కుమార్, సీవీ కిరణ్‌కుమార్, రాష్ట్ర జాయింట్ సేవాదళ్ కోఆర్డినేటర్ సి.విశ్వనాథ్‌రెడ్డి, జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ సి.అనురాధ, సాయి సమితి సభ్యులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలు చూపుతున్న శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు

సీఎం రోడ్ షో విజయవంతం చేయండి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి

గార్లదిన్నె: 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా శనివారం కల్లూరులో జరిగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్ షో విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కల్లూరులో మాట్లాడుతూ సీఎం జగన్ బస్సు యాత్ర శనివారం కల్లూరులో 44వ జాతీయ రహదారి తరిమెల రోడ్డు వద్దకు చేరుకుంటుందని, శింగనమల నియోజకవర్గ ప్రజలు స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లూ చేశామని చెప్పారు. ఇందులో భాగంగా ఎస్పీ అన్బురాజన్, డీఎస్పీ వీరరాఘవరెడ్డి, సీఐ శ్రీధర్, ఎస్ఐ మహమ్మద్‌గౌస్‌తో కలసి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారన్నారు.

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

గుత్తి: క్రీడల్లో గెలుపోటములను సమానంగా భావించేవారే అసలైన విజేతలని పామిడి సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజ్‌కుమార్, బలిజ సంఘం మహిళా అధ్యక్షురాలు కందుల హేమలత, ఎస్ఐ నబీ రసూల్ అన్నారు. గుత్తిలోని కాల్వగడ్డ ఆంజనేయస్వామి క్రీడామైదానంలో శుక్రవారం యునైటెడ్ చాంపియన్స్ స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నీ అట్టహాసంగా ప్రారంభమైంది. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఆర్గనైజర్ మాట్లాడుతూ టోర్నీలో మొత్తం 17 జట్లు పాల్గొంటాయన్నారు. విన్నర్స్‌కు రూ. 50 వేలు, రన్నర్స్‌కు రూ. 30 వేలతోపాటు మెడల్స్, కప్స్ అందజేస్తామన్నారు. అనంతరం టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో అనంతపురం ఏఎస్‌వీ ఎలైట్ జట్టుపై బళ్లారి జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో ఏడీసీఏ సెక్రటరీ మధు ఆచారి, ఆర్డీటీ కో–ఆర్డినేటర్ యుగంధర్‌రెడ్డి, గ్రామీణ బ్యాంకు మేనేజర్ జగదీష్, ఆర్గనైజర్లు శ్రీనివాసబాబు, రాఘవేంద్ర, కుమార్, సురేష్‌బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

భూమికి పచ్చాని రంగేసినట్లు!





యల్లనూరులోపచ్చని పొలాలతో ఆహ్లాదకరమైన వాతావరణం (ఇన్‌సెట్‌లో) భూమికి పచ్చాని రంగేసినట్లు ఉన్న పొలాలు

యల్లనూరు: ఎటు చూసినా పచ్చని రంగేసినట్లు వరి పొలాలు.. చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం.. బోరుబావుల్లో పుష్కలంగా బయటకు వస్తున్న గంగమ్మ.. ఈ ఆహ్లాదకర వాతావరణం కోనసీమ అనుకుంటే పొరపాటే. ఇదంతా యల్లనూరులో. ఎండాకాలంలో వేల ఎకరాల్లో వరి పొలాలు.. పచ్చని పంట పొలాలు దర్శనమిస్తున్నాయి. ఈ వాతావరణానికి నెమళ్లు నాట్యం చేస్తున్నాయి. యల్లనూరు అటవీ ప్రాంతానికి ఆనుకుని పొలాలు ఉండటంతో నెమళ్లు, కుందేళ్లు, జింకలు సందడి చేస్తున్నాయి. తాడిపత్రి–యల్లనూరు మీదుగా సింహాద్రిపురం వైపు వెళ్లే ప్రయాణికులు, ఇటుగా పులివెందుల -సింహాద్రిపురం మీదుగా యల్లనూరు, తాడిపత్రికి వస్తున్న వారు ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు.

'మేమంతా సిద్ధం' జయప్రదం చేయాలి

పెద్దవడుగూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయడానికి కార్యకర్తలు తరలిరావాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. గుత్తి పట్టణంలో రోడ్ షో నిర్వహించిన అనంతరం మిడుతూరు గ్రామ సమీపంలో శనివారం జాతీయ రహదారిపై పామిడి, గార్లదిన్నె మీదుగా బస్సుయాత్ర సాగుతుందన్నారు. మండలంలోని మిడుతూరు వద్దకు నాయకులు, కార్యకర్తలు చేరుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలకాలని కోరారు.

కార్యకర్తలు తరలిరావాలి

పామిడి: పామిడిలోని బైపాస్ మీదుగా శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర ఉంటుందని పామిడి పట్టణ, రూరల్ పార్టీ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణమూర్తి, సచివాలయ పట్టణ, రూరల్ కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గుత్తి నుంచి పామిడి మీదుగా బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, మేధావులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.